## రైతుబాంధవుడు వైఎస్ఆర్


నాలుగురోడ్ల కూడలిలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపిపి, జెడ్పిటిసి తదితరులు

**బత్తలపల్లి, జూలై 8 ప్రభాత వార్త :** దివంగత ముఖ్యమంత్రి, జన హృదయ నేత డాక్టర్ వైఎస్ఆర్ రైతు బాంధవుడని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధలు కొనియాడారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ఆర్ జయంతి వేడుకలు వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఆయన రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, రైతు సంక్షేమ పథకాలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంటు, వృద్ధులకు ఫించన్లు అందించిన గొప్ప దార్శనీకుడన్నారు. ఆయన చూపిన బాటలోనే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా, సంక్షేమ పాలనను అందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు. వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్య కర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, సర్పంచులు జయచంద్రారెడ్డి, అక్కిం కాశమ్మ, కమతం ఈశ్వరయ్య, కరీంసాబ్, కోటి గోపినాథ్, ఈడిగ కాశప్ప, యోగానందాచారి, వెంకటేషు, బోయపాటి సూరి. ప్రతాప్‌రెడ్డి, జిక్రియలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ దేవాలయ నిర్మాణానికి ఎంఎల్‌ఏ సతీమణి విరాళం


మారెమ్మ దేవత ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎంఎల్‌ఏ సతీమణి కేతిరెడ్డి సుప్రియ

**బత్తలపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** మండలంలోని గంటాపురం గ్రామం లోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న మారెమ్మ దేవత ఆలయ నిర్మాణానికి ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ విరాళం అందజేశారు. శనివారం ఎంఎల్‌ఏ స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు ఆమె రూ. 50వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంఎల్‌ఏ సతీమణికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాంబశివుడు, ఆలయ కమిటీ సభ్యులు మారెప్ప తదితరులు వున్నారు.

## 15 నుంచి 'జన ఘోష-జనసేన భరోసా' కార్యక్రమం

-ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాల పర్యటన

-కరపత్రాల విడుదలతో పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వస్తే జరుగబోయే మేలును వివరిస్తూ ఈనెల 15వ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ 'జన ఘోష-జనసేన భరోసా' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన 5 మండలాల బాధ్యులు, కార్యకర్తలతో కలిసి జన ఘోష-జనసేన భరోసా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వారాహి యాత్రలో ఇస్తున్న హామీలకు విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. జనసేన పార్టీను, పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తామన్నారు. వైసీపీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేసిందో ప్రజలకు వివరిస్తామని స్థానిక సమస్యలపై సమరభేరి మ్రోగిస్తూ జనవాణిను ప్రభుత్వానికి వినిపిస్తామన్నారు. పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో వైసీపీను గద్దె దింపుతామని ఉరవకొండలో పార్టీ జండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, గోపాల్, అచనాల కేశవ, సుధీర్, నగేష్, నాయకులు దేవేంద్ర, రాజేష్, మల్లికార్జున, రమేష్, ఓబులేసు, నీలక ంఠ, భోగేష్, మనికుమార్, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఎంపీపీ ఈరన్న ,జడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, వైకాపా నాయకులు త్రిలోక్‌నాథ్, ప్రసాద్, నారాయణ, జెకె మూర్తి, తిప్పేస్వామి, డిలర్ శివకుమార్ తదితరుల సమక్షంలో దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. అదేవిధంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి అమర్ రహే అంటూ నినాధాలు చేశారు. ఈ కార్యక్రమం నందు నాయకులు శివరం మంజునాథ్, సర్పంచ్‌లు గోవిందప్ప, నరసింహ మూర్తి, డిలర్ శివకుమార్, కుల్లికుంట మంజునాథ్, సురేష్, సిద్దప్ప. రామమూర్తి, వుదుగూరు శివ, అంబరీష్ బాబు, కెంచప్ప, దివాకర్ పాల్గొన్నారు.

## గుండుమల తిప్పేస్వామిని విమర్శించే అర్హత ఎంఎల్‌ఏకు లేదు

- జిల్లా తేదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

**గుడిబండ, జూలై 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామికి లేదని తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ అన్నారు. ఈ సందర్భంగా గుడిబండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల మడకశిర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యేపలమనేరు తిప్పేస్వామి.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చంద్రబాబు మీద, గుండుమల తిప్పేస్వామి మీద తేదేపా హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదంటూ పలు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మన జిల్లాకు కియా పరిశ్రమను తెచ్చి గొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు రామాంజినేయులు, జిల్లా వాల్మీకి సాధికార సమితి ఉపాధ్యక్షులు రాజేంద్ర, బాధిపల్లప్ప, మాజీ ఎంపిటిసిలు కిష్టప్ప, వెంకటేష్, టిఎన్‌టియుసి తాలూకా అధ్యక్షుడు బాలేపల్లి రాజు, బూదిపల్లి జయరామప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్ భీమరాజు, ఐటిడిపి ఉపాధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ నాయకులు సిటిస్వామి, రామాంజినేయులు, యువనాయకుడు మాస్, ఉమేష్, బంగెప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం, వ్యాయామంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

-జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్..వి.కృష్ణారెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జులై 08, ప్రభాతవార్త**


ప్రజలకు సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలంటే మంచి పౌష్టి హారం, వ్యాయామం ద్వారానే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమౌతుందని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిరూరల్ మండల పరిధిలోని కప్పలబండ గ్రామంలో ఎనుముపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాధి నిరోధక టికా వేయు కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, మాత శివు సంరక్షణలో భాగంగా గర్భవంతులకు, బాలింతలకు చిన్నపిల్లలకు అందించు సేవలు, టికా గురించి విచారించారు. డ్రైడే ఫ్రైడే పాటించాలని, దోమ పుట్టకుండా, దోమకుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా విషజ్వరాలను పారద్రోల వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నపెద్దన్న, వైద్యాధికారి డాక్టర్ జోత్స్న, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమణయ్య, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశాకార్యకర్త జ్యోతి, అంగన్‌వాడీ ఆయా సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పల్లె


నబిరసూల్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**కొత్తచెరువు, జులై 08, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా పలు కుటుంబాలను మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. కొత్తచెరువు బిసి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న లోచర్ల రవి కుటుంబాన్ని, షుగర్ వ్యాధితో బాధపడుతూ కాలు తొలగించిన డ్రైవర్ నబిరసూల్, హోటల్ రవి భార్యను, పక్షపాతంతో బాధపడుతున్న చాకలి శీనప్ప, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న మల్లెల శ్రీరాములు తదితర కుటుంబాలను పరామర్శించారు. అలాగే మరణించిన గౌతమ్ కుటుంబాన్ని, ఇటీవల ఉరి వేసుకొని ఆత్మహత్యచేసుకున్న మహబూబ్ పీరా కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా కొత్తచెరువు మండలంలో దాదాపు 40 కుటుంబాల వారిని ఆయన స్వయంగా వారి స్వగృహాలకు వెళ్ళి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శీన, సామకోటి ఆది, మాజీ సర్పంచ్ వెంకటరమణప్ప, మాజీ రిటైర్డ్ టీచర్‌నాగేంద్రప్రసాద్, సైకిల్‌షాపు బాబా, షర్ఫొద్దీన్, ఫక్రొద్దీన్, శ్రీనివాస్ చౌదరి, ఇనాయతుల్లా, శివ, సిమెంట్ మౌలా, చాలక సుబ్బరాయయుడు, చేపల సుబ్బరాయుడు, శేషంపల్లి పెద్దన్న, ఆలకుంట్ల శీన, రమణప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో మీరే ముఖ్య మంత్రి జగన్ సార్

- రాజా నీలాంటి యువత సేవలు వైసీపీకి ఎంతో అవసరం

- బూదిలి రాజాతో సీఎం మాట మంతి


ముఖ్య మంత్రి జగన్‌తో రాజారెడ్డి

**గోరంట్ల, జూలై 8, ప్రభాతవార్త:** వైసీపీ నీలాంటి యువత సేవలు ఎంతో అవసరమని పెనుకొండ నియోజకవర్గం మండల పరిధిలోని బూదిలికి చెందిన వైసీపీ సోషియల్ మీడియా రాష్ట్ర సభ్యులు బూదిలి రాజశేఖర్‌రెడ్డితో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కళ్యాణదుర్గం పర్యటనకు విచ్చేసిన ముఖ్య మంత్రిని యువ నేత బూదిలి దేశాయి రాజశేఖర్‌రెడ్డి కళ్యాణదుర్గం హోలిప్యాడ్ వద్ద ముఖ్య మంత్రి జగన్‌ను ప్రత్యేకంగా కలసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మాణం చేశారు. ఈ సందర్భంగా 2024లో మల్లి ముఖ్య మంత్రి మీరే అవుతాలరని దేశాయి రాజా అనడంతో చిరునవ్వు చిందించారు. రాజా గుడ్‌లక్ అని బుజం తట్టి దగ్గరకు పిలిచి సెల్ఫీ దిగారు. రాజా నీలాంటి యువత సేవలు ఎంతో అవసరం అని ముఖ్య మంత్రి జగన్ అక్కడే ఉన్న జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పిలిచి దేశాయి రాజా బయోడేటా తీసుకొని పార్టీలో మంచి గుర్తింపు ఇవ్వాలని ప్రత్యేకంగా అక్కడే చర్చించారు. త్వరలో యువతకు పెద్ద పీట వేస్తానని గుడ్ లక్ రాజా అని ముఖ్య మంత్రి బుజం తట్టి ముందుకు కదివారు.

## దాడికి గురైనా వ్యాపారితో ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు

- బాధితులకు అండగా ఉంటాం మాజీ మంత్రి పరిటాల సునీత


బాదితులతో ఫోన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**ధర్మవరం, జూలై 8,ప్రభాతవార్త:**
ధర్మవరం వ్యాపారస్తులైన కోటం ఆనంద్, శశిలపై ఆలయం సిల్క్ హౌస్ వైసీపీ నేత ఆవినాష్ దాడి చేయడం దారుణ మని, దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి దాడి జరిగిన సమాచాలరాన్ని అడిగి తెలుసుకోని మీకు అండగా ఏల్లప్పుడు ఉంటామని అన్నారు. అనంతరం పరిటాల సునీత విలేకరులతో మాట్లాడుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకుల దాడులు అదికమయ్యాయని ప్రజలకు తాము అండగా ఉంటామని తెలిపారు. తదుపరి జరిగి విషయాన్ని అప్పటి కప్పుడే చంద్రబాబు నాయుడుతో ఫోన్‌లో కూడా మాట్లాడించడం జరిగిందన్నారు. సుమారు 15 నిమిశాల పాటు చంద్రబాబుతో బాధితులు మాట్లాడడం జరిగిందన్నారు. విజయవాడలో గల వ్యాపార వేత్త ఆవినాష్ ఇప్పటికే ఎంతో మందిని మోసం చేసినట్లు తెలసిందన్నారు. కేవలం చీరలు అప్పుగా ఇచ్చి తిరిగి డబ్బులు అడిగినందుకే ఆలా దాడి చేయడం ఎంతో భాదను కలిగించిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బాధితులకు అండగా ఉంటుందని ఈ ఘటన పై వెను వెంటనే డిజిపి స్పందిచాలని, దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పణికుమార్, సుధకర్, కమతం కాటమయ్య, అంబటి సనత్, మహేష్ చౌదరి, తలారి చంద్రమోహన్ బాబు, మారుతి స్వామి, చింతపులును పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘర్‌ఘర్‌కా నారా చంద్రబాబు హమారా కార్యక్రమం విజయవంతం చేయండి

- నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జులై 8 ప్రభాతవార్త :** పట్టణంలో ఈ నెల 10వ తేదిన సోమవారం జిల్లా స్థాయి ఘర్‌ఘర్‌కా నారా చంద్ర బాబు హమారా కార్యక్రమం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నిర్వహించబడును. కావున జిల్లా నలుమూలల నుంచి మైనార్టీ సోదరులు తరలి వచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బాలాజీ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మైనార్టీ సోదరులు తరలిరావాలని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నారాచంద్రబాబునాయుడు మైనార్టీ సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, మాజీ కోఆప్షన్ మెంబర్ రహంతుల్లా, మైనార్టీ సోదరులు ఫకృద్దీన్, ఇర్షద్, హంజాద్, తెలుగుదేశం పార్టీ నాయకుడు హనుమంతే గౌడ, రవికుమార్; మారన్న పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు


వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం

**తాడిమర్రి, జులై 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తాడిమర్రిలో శనివారం వైఎస్ఆర్ జయంతిని ఆయన అభిమానులు ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. రైతు భరోసా ద్వారా రైతుల్లో ఆత్మస్థైర్యం నింపారన్నారు. ఎమ్మార్పిఎస్ నాయకులు పెద్ద ఓబులేసు మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి పలు రకాల పథకాలను ప్రవేశ పెట్టి రైతాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి, మోదుగుల కుంట శివారెడ్డి, మద్దెల చెరువు కేశవరెడ్డి, ఎంపిటిసి లక్ష్మన్న, వైఎస్ఆర్ సిపి నాయకులు బేల్దారి రామాంజినేయులు, కురుగుంట్ల సునీల్, వందలాది మంది వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ఆర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యా రంగ అభివృద్ధికి వైఎస్ఆర్ కృషి మరువలేనిది

-వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు


నివాళులు అర్పిస్తున్న వైసీపీటిఎఫ్ నేతలు

**పెనుకొండ, జులై 8 ప్రభాతవార్త :** విద్యా రంగ అభివృద్ధికి వైఎస్ఆర్ చేసిన కృషి మరువలేనిదని వైఎస్ఆర్‌టిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు అన్నారు. శనివారం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ టిఎఫ్ పెనుకొండ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక మడకశిర రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. సక్సెస్ పాఠశాల ద్వారా విద్యాశాఖలో ఒకేసారి యాభై వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి మేలు చేశారన్నారు. జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి రైతులకు, ఆరోగ్యశ్రీ 108 సేవల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించారని వివరించారు. వైఎస్ఆర్ లాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని నెల వ్యవధిలో సుమారు ఎనిమిది వేల వరకు పదోన్నతులు కల్పించి ఉపాధ్యాయులకు మేలు చేశారని తెలిపారు. పెన్నండవ పిఆర్‌సి వెంటనే అమలు పరిచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు యం.వి.కృష్ణారెడ్డి, నాగశేఖర్, యన్.శ్రీనివాసులు, కిష్టప్ప, సాయినాథరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఎనుములను చోరీచేసిన దుండగులు

**అగళి, జులై 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కదిరేపల్లిగ్రామానికి చెందిన చిగనర్సప్పకు చెందిన ఎనుమును గురువారంరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లుబాధితుడు తెలిపారు. దానిని 35వేలు పెట్టి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 5 రోజుల క్రితం మధూడి గ్రామానికి చెందిన చిగదొడ్డప్పకు సంబంధించిన ఎనుమును చోరీచేశారని, దాని విలువ 50వేలు అని బాధితుడుతెలిపారు. గత వారం రోజులుగా మండలంలో ప్రత్యేకంగా ఎనుములు, ఆవులను దొంగిలిస్తున్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులు ఈ దొంగతనాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతోపాటు కేబుల్‌వైర్లను కూడా దొంగిలించడంతో మరీ ఇబ్బందికరంగా మారింది. కరిదాసన పల్లి పొలిమేరలో వెంకటరామిరెడ్డి పొలంలో కేబుల్‌ను దొంగిలించారు. తొనసనపల్లికి చెందిన రంగప్ప పొలంలో ఇనగలూరుకు చెందిన కెంచప్ప పొలంలో కేబుల్ వైర్లను చోరీచేయడంతోపాటు స్టార్టర్లను కూడా ఎత్తుకెళ్లారు. తొనసపల్లికిచెందిన తిప్పన్నకు సంబంధించి పొలంలో కేబుల్‌వైర్‌ను చోరీ చేసినట్లు తెలిసింది. మండలంలో ఆవులు, ఎనుముల దొంగతనంతోపాటు కేబుల్‌వైర్లను, స్టార్టర్లను చోరీ చేస్తుండటంతో రైతన్నలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

## రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూలై 8, ప్రభాతవార్త:** మాజీ ముఖ్య మంత్రి దివంగత మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకోని శనివారం గుమ్మయ్య గారిపల్లి క్రాస్ కూడలిలో ఉన్న వైయస్ రాజశేఖర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట కేక్ కట్ చేసి తినిపించుకోని సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రిగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఉచిత కరెంట్ ఇచ్చి రైతులను అదుకోని ముందుకు సాగారని, ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కూడా ఆయన బాటలో ప్రయానిస్తు రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా 2024లో 175కి 175 సీట్లు గెలపించి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జడ్పిటిసి పాలె జయరాం నాయక్, ఎంపీపీ నాగభూషన్‌రెడ్డి, మాజీ ఏపిఎస్జీఓ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, మండల అగ్రి అవ్వైజర్ పోతుల రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు నరసిరెడ్డి, గంగప్ప, ఆది, రమన తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు


నివాళులు అర్పిస్తున్న మండల వైఎస్ఆర్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి

**కనగానపల్లి, జులై 8 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్లపల్లిలో దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు వైకాపా మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్ నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజలహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అలాగే ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ రైతులకు ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఓబిరెడ్డి, వైస్ సర్పంచు మిడతల మల్లికార్జున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులు


వైఎస్ఆర్ విగ్రహంకు నివాళులు అర్పిస్తున్న సింగిల్ విండో ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్

**కనగానపల్లి, జులై 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శనివారం దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ఆర్ 74వ జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి సింగిల్ విండో అధ్యక్షులు వలగొండ భాస్కర ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతులకు లాభసాటి వ్యవసాయంచేసి చూపించారని అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన హహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన తనయుడు వైఎస్ఆర్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు, ప్రజలకు మంచి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. అనంతపురం కళ్యాణదుర్గం సీఎం జగన్ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో కోనాపురంఎంపిటిసి పామాలవినోద్, డీలర్‌గవ్వల మల్లికార్జున, రమేష్, జయచంద్ర, గోవిందరాజులునాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో సామాన్యులకు పెద్దపీట

- రైతులకు హెచ్చు రుణాల సౌలభ్యం.... అన్నివర్గాలకు నిధుల కేటాయింపు..... కేపీసీసీ మీడియా ప్రతినిధి వెంకటేష్‌హెగడే


కేపీసీసీ మీడియా ప్రతినిధి వెంకటేష్‌హెగడే

**బళ్లారి, జూలై08, ప్రభాతవార్త ;** ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో ఎన్నికల సందర్భంలో ఇచ్చిన ఐదు గ్యారెంటీల ఆచరణకు నిధులు కేటాయించడంతో పాటు అనేక ప్రగతిపర యోజనలకు చాలినన్ని నిధులు కేటాయించి, అత్యంత సమర్థవంతమైన ఆర్థిక సమానత గల బడ్జెట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం ప్రవేశపెట్టారని కేపీసీసీ మీడియా ప్రతినిధి వెంకటేష్‌హెగడే హర్షం వ్యక్తం చేశారు. చెప్పినట్లుగా నడుచుకునే పార్టీ తమ కాంగ్రెస్ పార్టీ అని, గతంలో సామాజిక న్యాయం పాటించని బడ్జెట్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈసారి ప్రవేశపెట్టడం సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి జిల్లా, తాలూకా కేంద్రాల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.550 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. ఇందులో తరగతి గదుల నిర్మాణం, శౌచాలయాల ఏర్పాటు చేరినట్లు తెలిపారు. కర్ణాటకరత్న, కన్నడచలన చిత్ర నటుడు, దివంగత పునీత్‌రాజ్‌కుమార్ పేరిట హఠాత్తుగా వచ్చే గుండెపోటు నియంత్రణకు ప్రతి ఆస్పత్రిలో ఏఈడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో నిలిపివేసిన విద్యాసిరి యోజనను తిరిగి ప్రారంభిస్తున్నట్లు, స్విగ్గీ, అమెజాన్‌లాంటి ఈ-కామర్స్ లలో వస్తువులను డెలివరీ చేసే బాయ్స్‌లకు రూ.2 లక్షల ప్రమాదబీమా, రూ.2 లక్షల జీవిత బీమా ప్రకటించారని పేర్కొన్నారు. బహుగ్రామ తాగునీటి యోజన కింద 118 గ్రామాల్లో 25 లక్షల ఇళ్లకు శుద్ధీకరించిన తాగునీరు సరఫరా చేయడం జరుగుతుంది. 4.42 కోట్ల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం జాబితా నుంచి తొలగించిన 40 లక్షల కుటుంబాలను కలిపి 10 కేజీల ఉచిత బియ్యం సరఫరా చేసే అన్నభాగ్య యోజనను జారీలోకి తీసుకురానున్నట్లు, నిరుపేదలకు ఆకలితీర్చే నిత్యాన్నదాన కేంద్రమైన ఇందిరా క్యాంటీన్‌లలో కొత్త మెనూతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఇందిర క్యాంటీన్‌లను ప్రారంభించేందుకు రూ.100 కోట్లు నిధులు కేటాయించారని తెలిపారు. గృహజ్యోతి, గృహలక్ష్మి, శక్తి, అన్నభాగ్య, యువనిధి యోజనలకు రూ.52 వేల కోట్లు నిధులు కేటాయించడం ద్వారా నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఆసరా అవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నూతన విద్యావిధానం రద్దు చేయడం జరుగుతుంది. ఏపీఎంసీ చట్టానికిసవరణ తీసుకొచ్చేందుకు నిర్ణయించినట్లు తెలిపిన ఆయన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన జలజీవన్‌మిషన్ యోజన కింద జరిగిన అవకతవకలపై తనిఖీజరిపేందుకు నిర్ణయించినట్లు, గూండాగిరి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసుశాఖలో నూతన చట్టం తీసుకురానున్నట్లు తెలిపారు. కృషిభాగ్య, హాస్టళ్ల పిల్లల కిట్ల పంపిణీ, పదో తరగతి వరకు విద్యార్థులకు కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీల పంపిణీ, అరటిపండ్లు వితరణ చేయడం జరుగుతుందని వెంకటేష్‌హెగడే చెప్పారు. యువగ్రాడ్యుయేట్లు, డిప్లొమాపొందిన విద్యార్థులకు రూ.3వేలు, రూ.1500 చొప్పున క్రమంగా ప్రతినెలా చెల్లించడం జరుగుతుందని, ఇలా అన్ని రంగాలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బడ్జెట్‌లో పెద్దపీత వేశారని చెప్పారు.

## మలినాడులో వర్షాధార.... తుంగా జలాశయం భర్తీ

- 16 వేల క్యూసెక్కులకు పైగా నీరు దిగువకు విడుదల

**బళ్లారి, జూలై08, ప్రభాతవార్త ;** ఆలస్యంగానైనా వరుణుడు కరుణించడంతో కర్ణాటకలో మలినాడు, కోస్తా ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని నదులకు జలకళ సంతరించుకుంది. శివమొగ్గ జిల్లా తుంగా జలాశయం ఎట్టకేలకు భర్తీ అయ్యింది. 3.24 టీఎంసీల మేరకు నీరు చేరడంతో జలాశయం క్రస్ట్ గేట్లు తెరిచి 16 వేల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు వదిలారు. ఈ జలాలు తుంగభద్ర జలాశయానికి చేరనున్నాయి. తుంగభద్ర డ్యాంకు నీటి ఇన్‌ఫ్లో పెరగనుంది. అయినా ఈ నీటి ప్రమాణం తక్కువే. భద్రా జలాశయం నుంచి నదికి నీరు రావాల్సి ఉంది. శివమొగ్గ, దావణగెరె తదితర జిల్లాల్లో అధిక వర్షాలకు తుంగభద్ర డ్యాంకు హెచ్చుస్థాయిలో నీరు వచ్చి చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం తాగునీటి సమస్యకు తుంగభద్ర జలాశయం ప్రాంతం ప్రజలకు సమస్య లేనట్టే.


శివమొగ్గ జిల్లా తుంగా జలాశయం భర్తీ కాగా, క్రస్ట్ గేట్ల ద్వారా నీరు వదిలినప్పటి దృశ్యం

06ATP27_06ATP27.qxd 08-07-2023 PM 11:52 Page 1



## రాష్ట్రంలో ఘోరంగా విఫలమైన వైకాపా ప్రభుత్వం



మహిళలకు మ్యానిఫెస్టో ప్రతులను అందజేస్తున్న రాష్ట్ర కార్యదరిన విజయకుమార్

**బత్తలపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను సంక్షేమం అందిదండంలో ఘోరంగా విఫలమయ్యారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ అన్నారు. శనివారం మండలంలోని గరిశసపల్లి, నెత్తివారంపల్లి, జలాలపురం గ్రామాలలో ఆయన పర్యటించి ప్రజలకు మిని మహానాడులో తెచ్చిన మ్యానిఫెస్టో ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశలో వున్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైకాపా పాలనను సాగనంపేందుకు సిద్ధంగా వున్నారన్నారు. మిని మహానాడులో చంద్రబాబునాయుడు తెచ్చిన మ్యానిఫెస్టోలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పథకాల రూపకల్పన చేశారన్నారు. మరిన్ని పథకాలను తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, ప్రజలు టిడిపికి పట్టంకట్టే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, చల్లా శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, రవి, పురుషోత్తంరెడ్డి, చిదంబర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, నాగేంద్ర, గుర్రప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన నాయకులు



ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెకటరామిరెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబులు పుష్పగుచ్చం అదించి స్వాగతం పలికారు. శనివారం కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు పుట్టపర్తికి విమానంలో ముఖ్యమంత్రి విచ్చేశారు. దీంతో ఎంఎల్‌ఏ, చైర్మన్‌లు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వైకాపా నేతలు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 8 ప్రభాతవార్త :** గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన పేదల సంక్షేమానికి ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు చేశారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైరపర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్దన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, కౌన్సిలర్లు వరదరాజులు, నరేష్, శివ, రంగస్వామి, రమణ, జిల్లా నాయకులు బేదల వెంకటరాముడు, సుభాష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జున, ఇబ్రహీం, మస్తాన్, పెద్దన్న, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల డిఎ బకాయిలు చెల్లించాలి



ప్రెసిడెంట్ అబూబకర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు చెల్లించాల్సిన 7 విడతల డిఎ బకాయిలను చెల్లించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబూబకర్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై నెలలో 2.73 శాతం డిఎతో కలుపుకుని పెన్షన్ ఇస్తామని ప్రకటించినా అమలు కాలేదన్నారు. ప్రతి నెలా 1వతేదీన పెన్షన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పామిడి, పెద్దవడుగూరు మండలాలకు చెందిన పెన్షనర్లకు చెందిన హెల్త్ కార్డులు తమ కార్యాలయంలో వున్నాయని వాటిని తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కుళ్లాయిబాబు, వెంకటేష్, ఫకృద్ధీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య..!

### -ప్రియురాలికి నీవు సంతోషంగా ఉండాలంటూ లేఖ



మృతదేహంవద్ద లభించిన సూడైడ్ నోట్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విద్యార్థి తలారి సుమంత్

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** పట్టణంలోని 10వ వార్డు రంగవీధి వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమీపంలోని నివాసముంటున్న డిగ్రీ చదువుతున్న విద్యార్థి తలారి సుమంత్ (21) ప్రేమ విఫలమై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికంగా కలకలం రేపిన ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే..శనివారం మధ్యాన్నం 2 గంటల ప్రాంతంలో ఇంట్లోని తన బెడ్ రూమ్‌లో మోబైల్ ఫోన్‌లో ప్రేమ పాటలు పెట్టుకొని ప్రియురాలికి నీవు బాగుండాలని, మీ అమ్మానాన్న చూసిన వారితో పెళ్లి చేసుకొని సంతోషంగా ఉండాలని లేఖ రాసి తల్లి చీరతో పైకప్పు కొక్కానికి ఉరి బిగించుకొని మృతి చెందాడు. మృతుని స్నేహితుడు ఊరికెళుతూ అతనికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో ఇంటికి వచ్చి చూడగా బెడ్‌రూమ్‌లో ఉరి వేసుకున్నట్లు గమనించి చుట్టుప్రక్కలవారికి సమాచారం అందించాడు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుడు రాసిన లేఖను స్వాధీనం చేసుకున్నారు. మృతునికి తల్లి లలితమ్మ, సోదరుడు మణికంత ఉన్నారు. తల్లి లలితమ్మ శుక్రవారం బంధువులతో కలిసి మొక్కు తీర్చుకోవడానికిగాను తిరుపతికి వెళ్లారు. మృతుడి అన్న మణికంత బీటెక్ పూర్తిచేసి అనంతపురంలోనే ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడని తెలిసింది. మృతునికి తండ్రి లేడని ఇతను చిన్న పిల్లాడిగా ఉన్నపుడే మృతి చెందగా ఇద్దరు కొడుకులను తల్లి కళ్లల్లో పెట్టుకొని పెంచి పెద్దవారిని చేసింది. తల్లితో పాటు అద్దె ఇంటోల ఉంటున్న సుమంత్ స్థానిక మహాత్మా డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతూ తలారి పని చేస్తూ మృతి చెందిన తన తాత తరహాలోనే స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తుండేవాడని సమాచారం. ఇంత చిన్న వయసులో ప్రేమ విఫలమై ఇలా ఆత్మహత్య చేసుకోవడం ఆకుటుంబాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది. కొడుకు ఆత్మహత్య విషయం తెలియగానే తిరుపతిలోవున్న తల్లి లలితమ్మ సృహతప్పి పడిపోయిందని సమాచారం.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు మహానేత వైఎస్సార్..!

### -74వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళలర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం ఆయన వజ్రకరూరు మండలం కొనకొండ్లతోపాటు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో వాహనాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభలో పాల్గొనేందుకుగాను కళ్యాణదుర్గం వెళ్లారు. అంతకు ముందు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్సార్ వ్యవసా యం దండగ కాదు పండుగని ఆచరణలో చేసి చూపి రైతుల పక్షపాతిగా ముద్ర వేసుకోవడంతోపాటు పేద ప్రజలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించాలన్న బృహత్తరమైన సంకల్పంతో అత్యవసర వైద్యం కోసం 108 సదుపాయాలు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబ ర్స్‌మెంట్ పథకాలు వైఎస్ఆర్‌ను దేవున్ని చేశాయని కొనియాడారు. నేడు ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడానికి అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ యం.వి.రమణ యాదవ్, మాజీ ఎంపీటీసీ బి.విజయ్‌కుమార్, నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, లాలెప్ప, నెరమెట్ల తిప్పారెడ్డి, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, అర్జున్ తదితరులు ఉన్నారు.

**నివాళులర్పించిన వైసీపీ నాయకులు :** స్థానిక వైసీపీ నాయకులు (మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వర్గం) దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, ఎంపీటీసీ వెంకటేష్, శంకర, ఓబులేసు, విక్కీ, రాము, శీన తదితరులు ఉన్నారు.

## సీయం జిల్లాకు వస్తే అర్ధరాత్రి అరెస్టులేంటి..?!

### -ప్రభుత్వం తీరుపై మండిపడ్డ సీపీఎం నాయకులు



పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టి.పి.వెంకటస్వామితో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గంలో ప్రభు త్వం నిర్వహించిన రైతు దినోత్సవం పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వస్తున్నారంటూ పోలీసులు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇళ్లకు వచ్చి అరెస్టు చేసి తమను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం దారుణమని సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు రంగారెడ్డి, నాయకులు శీనప్ప, సిద్దప్ప, జ్ఞానమూర్తి వాపోయారు. శుక్రవారం అర్ధరాత్రి అరెస్టు అయి శనివారం సొంత పూచికత్తు పై విడుదలైన అనంతరం వారు విలేఖరులతో మాట్లాడారు. నిత్యం ప్రజాస మస్యల పరిష్కారం కోసం పోరాడే తమను అరెస్టు చేసి ప్రభుత్వం పోలీసుల తో బెదిరింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను చూస్తే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నమా లేక పోలీసు రాజ్యం లోనా అని అనుమానమేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలం భించే ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టడం కమ్యూనిస్టు పార్టీల కర్తవ్యమన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల అరెస్టులపై పెట్టే శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై పెట్టాలని హితవు పలికారు.

## జిల్లాకు దిగుబడి ఆధారిత బీమా వర్తింపజేయండి

### -2022 ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులను ఆదుకోండి
### -జీడిపల్లి నిర్వాసితులకు పరిహారం మంజూరు చేయండి
### -సీయం జగన్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



సీయం జగన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా అమలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని దిగుబడి ఆధారిత బీమా అమలు చేసి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. రైతు దినోత్సవంలో పాల్గొనడానికిగాను సీయం శనివారం కళ్యాణదుర్గంకు రాగా ఆయన్ను కలిసి వివిధ సమస్యల పరిష్కారానికిగాను వినతి పత్రం అందజేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించినందుకు ధన్యవాద్యాలు తెలిపారు. జిల్లాలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా వేరుశెనగ, కంది, చిరు ధాన్యాలవంటి పంటలకు వాతావరణ ఆధారిత బీమా కాకుండా దిగుబడి ఆధారిత బీమా అమలు చేయాలని కోరారు. 2022లో వేరుశెనగ పంటకు రాష్ట్ర సగటు ఆధారంగా తీసుకొని బీమా వర్తింపజేయాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమాలో నిబంధనల కారణంగా జిల్లా రైతులకు నష్టం జరుగుతోందని వాటిని సవరించేందుకు లోపాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప, శ్రీరంగపురం, బ్రాహ్మణపల్లి, గంగవరం, కోనాపురం చెరువులకు హంద్రీనీవా ద్వారా తక్కువ ఖర్చుతో నీరిచ్చే అవకాశం ఉంది కనుక ప్రసుత్తం శిర్పి చెరువు వరకు ఉన్న కాలువను ఆయా గ్రామాల వరకు పొడగించాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. బెలుగుప్ప మండలం జీడిపల్లి నిర్వాసితులకు ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించడానికిగాను ప్రతిపాధించిన 87 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సీయంను వై.విశ్వేశ్వరరెడ్డి విన్నవించారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

### -లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆషాడ శుద్ధ పంచమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి్చన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండుస్వామి, సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీపై రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోంది

### - ఆ పార్టీ నేతలంతా టిడిపి వైపే చూస్తున్నారు : మాజీ మంత్రి పరిటాల సునీత - రామగిరి మండలం ఎం.సి.పల్లి వైసీపీ నేతలు టిడిపిలో చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పరిటాల సునీత

**రామగిరి, జులై 8 ప్రభాతవార్త :** వైసీపీ విధానాలు, సీఎం జగన్‌మోహాన్‌రెడ్డి తీరు పట్ల ఆ పార్టీ నేతలే విసిగిపోతున్నరని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అందుకే వైసీపీ నేతలంతా టిడిపి వైపు చూస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. తాజాగా రామగిరి మండలం ఎంసి పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులైన గొల్ల నాగభూషణ, గొల్ల నరసింహులు, గొల్ల ఆంజినేయులు, మాల మారుతి గార్ల కుటుంబాలు, వారి అనుచరులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల స్వగృహంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో నాయకులు టిడిపిలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా వచ్చిన నాయకులతో కలిసి అంతా పార్టీ విజయంకోసం కృషిచేయాలని ఈసందర్భంగా సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు పట్ల ఆ పార్టీ నేతలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో అందరికీ తెలుస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా చాలా మంది తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు. వైసీపీ పతనం ప్రారంభమైందని, పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ వారు వ్యాఖ్యలు చేస్తున్నారని, అలాంటి వాటిని పట్టించుకోవద్దని పార్టీ నేతలకు సూచించారు. వైసీపీ విధానాలు నచ్చక తాము ఆ పార్టీను వీడినట్లు ఎంసి.పల్లి నాయకులు అన్నారు. పరిటాల సునీతతోనే రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఇక నుంచి తెలుగుదుఏశం పార్టీ గెలుపు కోసం పని చేస్తామని స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై సుమోటో కేసు దాఖలు



విలేకరుల సమావేశంలో మాట్లాడతున్న లోకాయుక్త న్యాయమూర్తి ఫణీంద్ర

**పావగడ, జులై 8 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే అటువంటి అధికారులపై ఫిర్యాదు చేస్తే సుమోటో కేసు దాఖలు చేస్తామని లోకాయుక్త న్యాయమూర్తి ఫణీంద్ర తెలిపారు. శనివారం పావగడపట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలోనూ నెలకు మూడు రోజు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారమని వాటి పరిష్కారాన్ని కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సమస్యలను కూడా లోకాయుక్త దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. ప్రజా సమస్యలపైన స్పందించకపోతే అటువంటి అధికారులపై సుమోటో కేసు నమోదుచేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జపానందస్వామిజీ, లోకా యుక్త డిఎస్పీ గౌతమ్ రాజేంద్రలు ఉన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### - లోకాయుక్త న్యాయ మూర్తి ఫణీంద్ర



ప్రభుత్వ పాఠశాలలో వంటగది నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న లోకాయుక్త న్యాయమూర్తి ఫణీంద్ర

**పావగడ, జులై 8 ప్రభాతవార్త :** నేటి విద్యార్థులే రేపటి పౌరులని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యం ఉపాధ్యాయులదేనని లోకాయుక్త న్యాయ మూర్తి ఫణీంద్ర పేర్కొన్నారు. శనివారం పావగడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో రామకృష్ణ సేవాశ్రమ ఆధ్వర్యంలో వంటగది నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో గురు శిష్యుల బంధం చాలా విలువైనదని తెలియజేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని పాఠశాలలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ పాఠశాల నిర్మాణం జరిగి వంద సంవత్సరాలు పైబడిందని నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నీతి కథల ద్వారా విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో శ్రీ జపానంద స్వామిజీ మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సమస్యను పరిష్కరించామని నాలుగు గదులను కూడా మరమ్మత్తు చేయించామని తెలిపారు. వంటగది నిర్మాణం కూడా చేపట్టినట్లు తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కానీ అధికారులు విద్యను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారోనని ఆవేదన వ్యక్తపరిచారు. పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ నిబంధనలను లూటీ చేయడమే అధికారుల పనైందని ఆవేదన వ్యక్తపరిచారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యా రంగం అభివృద్ధి చెందాలన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. లోకాయుక్త డిఎస్పీ గౌతమ్‌రాజేంద్ర మాట్లాడుతూ.. క్రమశిక్షణ, సహనం, ఆలోచన ఉంటేనే ప్రతి ఒక్కరూ జీవితంలో అభివృద్ధి చెందవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎస్‌డిఎంసి అధ్యక్షులు, మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

### - పోటాపోటీగా ర్యాలీలు.. నివాళులు



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి డిసి అశోక్, సత్యసాయి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వేణు

**సోమందేపల్లి, జులై 8 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి రైతు బాంధవుడు స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ కన్వీనర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో జడ్పిటీసి డిసి అశోక్, సత్యసాయి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వేణులు వందలాది మందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి భారీ ర్యాలీతో వైఎస్ఆర్ జంక్షన్ వద్దకు చేరుకుని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులపట్ల, వ్యవసాయంపట్ల వైఎస్ఆర్‌కు ఉన్న మక్కువను పేర్కొన్నారు. ఈసందర్భంగా వందలాది మంది అభిమానులు హాజరై వైఎస్ఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

**పోటా పోటీగా ర్యాలీ :** మండల కేంద్రంలో వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని సోమందేపల్లి సర్పంచు గంగాదేవి నరసింహులు ఆధ్వర్యంలో ర్యాలీని చేపట్టారు. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ నారాయణరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. అదే విధంగా పోటాపోటీ ర్యాలీలో నాయకులు నాగభూషణ్‌రెడ్డి, యల్లారెడ్డి, సర్పంచు అంజినాయక్ అశ్వర్థమ్మలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు



కెక్ కట్ చేస్తున్న దృశ్యం

**రొద్దం, జూలై 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర దివంగత మహా నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ని ఘనంగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి పద్మావతి, వైసీపీ నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, తురకలాపట్నం సర్పంచ్ నరేంద్ర రెడ్డి, జెట్టి శ్రీనివాసరెడ్డి, లోచర్ల కృష్ణప్ప, మదర్ టెక్నోఎన్ ధనుంజయరెడ్డి, తురకలాపట్నం డిలార్ బి.జయరామ్‌రెడ్డి, పూజారి శ్రీనివాసులు, రొద్దకంపల్లి ఈశ్వర్, పెద్దమంతురు అశ్వథ్, కంబాలపల్లి పోతన్న, జి.నాగభూషన, రాచూరు మూర్తి, ఈ.నరసింహ, జి.అశ్వథ్, జి.నరసింహ, సుబ్బు, ఎం.కొత్తపల్లి రవి, నారినాగేపల్లి రాజు, మోపర్లపల్లి రమేష్, రొద్దం శేఖర్, పాతర్లపల్లి పోతిరెడ్డి, రొద్దం హరి, సనావుల్లా, దోడగట్ట గోపి, గౌరాజుపల్లి సూరి, కోగిర జయచంద్ర, ముత్యాలు, మూచెర్ల వెంకటేసు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడలో వ్యాపారులపై దాడిని సీపీఎం తరుపున ఖండిస్తున్నాము



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 8, ప్రభాతవార్త:** ధర్మవరం పట్టు చీరల వ్యాపారస్తు లైన కోటం ఆనంద్, గిర్రాజు శశిలపై ఇటివల విజయవా డలో జరిగిన దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఎం) తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా దాడిని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ ఇప్పటికి సంక్షోబంలో కురుకు పోతుందని ఈలాంటి దాడుల వలన చేనేత పరిశ్రమలో జీవించే వారికి ఆత్మగౌరం దెబ్బతినే విధంగా ఉందని ధర్మవరం లో పట్టు చీరల వ్యాపారస్తులకు తమిల్‌నాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ఈ ప్రాంతాలలో రావలసిన బకాయిలు వ్యాపారస్తులకు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లా పట్టు వ్యాపారస్తుల సంఘంతో పాటు హ్యాండ్ లూమ్ కమిషనర్ మరియు పరిశ్రమల సెక్రటరీ కార్మిక సంఘాలతో రాష్ట్రంలో ఉన్న చేనేత పరిశ్రమను రక్షించడానికి పట్టు చీరల వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాడానికి రాష్ట్రం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తద్వారా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అదేరకంగా విజయవాడలో జరిగిన సంఘటనకు కారణమైన నింధుతులను చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు చేపట్టాలని తెలిపా రు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టాన కార్యదర్శి నామల నాగార్జున, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పోలా రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం నాయకులు ఎస్.హెచ్. బాషా, సిఐటియు ఆదినారాయణ పాల్గొన్నారు.

## 10న అమరాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



మాట్లాడుతున్న నాయకులు

**అమరాపురం, జూలై 8, ప్రభాతవార్త:** మండలంలోని అమరాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 10వ తేది సోమవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ ఈరన్న, వైకాపా నాయకుడు త్రిలోక్‌నాథ్‌లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హజరవుతు న్నారని కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, మండలంలోని డిలర్లు, ఉపాధి హామి పిల్డ్ అసిసెంటెంట్లు, వాలంటీర్లు, జెసిఎస్ ఇంచార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని అమరాపురంలో జరిగే గడప గడప కార్యక్రమాన్ని విజయవంతం యేయాలని వారు కోరారు.

## ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తీర్చేవిధంగా గడప గడపను జరపాలి- సర్పంచ్ వాగేష్



సర్పంచ్ వాగేష్

**అమరాపురం, జూలై 8, ప్రభాతవార్త:** అమరాపురం గ్రామ పంచాయతీ నందు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి త్వరలో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమరాపురం నందు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొనే విధంగా జరపాలని అమరాపురం సర్పంచ్ ఎం.వాగేష్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకోని ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయ లేదా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగునంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేవలం రోడ్ షోల ద్వారా నిర్వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోనే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. సమస్యలు తెలుసుకోకుండా తుతూ మంత్రంగా నిర్వహిస్తే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెల్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



భారీకేక్‌ను కట్ చేస్తున్న కొత్తకోట చక్రధర్ రెడ్డి

**బుక్కపట్నం, జులై 08, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని కొత్తచెరువు, బుక్కపట్నం మండల కేంద్రాల్లో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి వైకాపా యువనాయకుడు కొత్తకోట చక్రధర్ రెడ్డి తొలుత కొత్తచెరువులోని సంగమేశ్వర స్వామి దేవాయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీగా బుక్కపట్నం చేరుకున్నారు. అక్కడ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం కొత్తచెరువులోని వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక వైసిపి నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆయనవెంట వైకాపా నాయకులు నారేపల్లి సంజీవరెడ్డి, బిసిసెల్ కన్వీనర్ ఎల్లప్ప, పాదయాత్రవాల్మీకి శంకర్, కొత్తచెరువు మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, మాజీ వైస్‌సర్పంచ్ వెంకటరాముడు, డీలర్‌మారుతి, లోచర్ల రాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్టేట్ ఐటి వింగ్ గూనిపల్లి శ్రవణ్, మారాల జగన్మోహన్ రెడ్డి, జిల్లా మైనారిటి సెల్ మెంబర్ రఫి, డీలర్ సంజీవరెడ్డి, డీలర్ చెన్నుడు, వైస్ సర్పంచ్ కేశవయ్య, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

